# జల వాయు విహార్

## ఎలక్ట్రీషియన్ : విధులు & బాధ్యతలు

1. ఎలక్ట్రీషియన్ తన విధులకు కార్యదర్శి,BOM కి మేనేజర్ ద్వారా బాధ్యుడు.

2. ఎలక్ట్రీషియన్ ఉద్యోగం ఒక అత్యవసర సేవగా పరిగణించబడుతుంది. అతను పనివేళల ప్రకారం పనిచేసినప్పటికీ, కార్యదర్శి నుండి సూచనల మేరకు ఏదైనా అత్యవసర పరిస్థితులకు హాజరుకావాలి. పనిచేయనివేళల్లో ఎవరైనా ఇంటి యజమాని ఫోన్ చేస్తే సమస్య కార్యదర్శికి తెలిపి ఆయన ఆదేశాల మేరకు పని చేయాలి..

3. JVVHOWA ద్వారా కలిగి ఉన్నఆడియోసిస్టమ్స్, UPS, ఫాగింగ్ మెషిన్ లాంటి అన్నిఎలక్ట్రానిక్/ఎలక్ట్రికల్/ మెకానికల్ పరికరాలను సురక్షితంగా ఉంచడానికి మరియు వాటి నిర్వహణకు ఎలక్ట్రీషియన్ బాధ్యత వహిస్తాడు. అతను యాంప్లిఫైయర్, స్పీకర్లు, మరియు మైక్రోఫోన్లవంటి ఆడియోపరికరాల సర్వీస్బిలిటీని కనీసంనెలలో ఒకసారి చెక్ చేసి వాటి సర్వీసెబిలిటీని రిజిస్టర్లో లో నమోదు చేయాలి. కాలనీలోని వివిధప్రదేశాలలో ఉన్నఅన్ని యుపిఎస్ లకు సంబంధించి ఇలాంటి చర్యలు జరగాలిమరియు అతని వద్ద ఉన్న అన్ని యూపీఎస్ లలో డిస్టిల్డు వాటర్ లభ్యతను చూచి అవసరమైతే నింపాలి. యూపీఎస్ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

4. అన్ని ఎలక్ట్రికల్ ఫిర్యాదులకు హాజరు కావడానికి అతను బాధ్యత వహిస్తాడు. నివాసితులనుండి వచ్చిన స్విచ్లు, ఫ్యాన్లు, ఎర్తింగ్ మొదలైనవాటికి సంబంధిం చిన చిన్న మరమ్మతులకు హాజరుకావాలి. పని పూర్తయిన తర్వాత ప్రతి ఇంటినుండి ప్రతి గంటకు 20 రుపాయలు వసూలుచేయాలి మరియు ఆ సొమ్ము ఆఫీసులో జమ చేయాలి.

5. ఎలక్ట్రీషియన్ ఫ్యాన్లు/గీజర్లు బిగించడం, మొత్తం ఇంటి వైరింగ్ ను మార్చడం వంటి పెద్దపనులను చేపట్టకూడదు. అలాంటి పనులు ఏదైనా సెలవురోజుల్లో లేదా పనివేళల తర్వాత చేపట్టాలి మరియు సంబంధిత ఛార్జీలను ఇంటి యజమానుల నుండి పొందవచ్చు. BOM ఆ విషయాలలో ఏ విధమైన బాధ్యత వహించదు.

6. ఎలక్ట్రీషియన్ వీధి దీపాల విషయంలో సంబంధిత GHMC ఎలక్ట్రీషియన్ / ఇంజినీర్లతో సంపర్కం, సన్నహితత్వం కలిగి ఉండాలి. అదే విధంగా ,ట్రాన్సఫార్మర్లు, పవర్ కు సంబంధించిన సమస్యల విషయంలో TSSPDCL వారితో సన్నిహితంగా ఉండాలి.

7. ఎలక్ట్రీషియన్ తప్పని సరిగా నిర్దిష్ట సమయానికి విధులకు యూనిఫామ్ లో హాజరు అవ్వాలి మరియు పనిగంటలు పూర్తయిన తర్వాత నే ఆఫీసునుంచి వెళ్లిపోవాలి.

8. ఎలక్ట్రీషియన్, మేనేజర్/కార్యదర్శి ల ముందస్తు అనుమతి లేకుండా పని వేళల్లో ఆఫీస్ స్థలాన్నివదిలి వెళ్లకూడదు.

9. ఎలక్ట్రీషియన్ కు ఉదయం 09.30 నుండిసాయంత్రం 05.30 వరకు పని గంటలు, మధ్యాహ్న భోజన సమయం మధ్యాహ్నం 01.15 నుండి 02.00 వరకు మాత్రమే.

10. ఎలక్ట్రీషియన్ కు ప్రకటించిన పబ్లిక్ సెలవు దినాలు, వారాంతపు సెలవులు కాకుండా నెలలో ఒకరోజు సెలవు ఉంటుంది. ఎలక్ట్రీషియన్ కు వారాంతపు సెలవు లేదా ప్రకటించిన సెలవు దినాలలో విధులు నిర్వహించి సెలవును ఉపయోగించుకోకపోతే, అదనపు రోజులకి, జీతం ప్రకారం అధిక వేతనం ఇవ్వబడుతుంది.

11. మేనేజర్ ద్వారా అంద చేయ బడిన టూల్ కిట్ కు, ఇతర "కీ" లకు అతను బాధ్యుడు. తన నిర్లక్ష్యం కారణంగా అవి పోవడం గానీ, పని చేయక పోవడం గానీ జరిగితే వాటిని తిరిగి ఏర్పరచే మొత్తాన్ని పరిహారంగా అతని నుండి వసూలు చేయడ మవుతుంది.

12. బోర్డు నిర్వాహకుల కేటాయించిన ఏ విధమైన ఇతర పనులను చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలి.

## ఎలక్ట్రీషియన్ : అదనపు విధులు.

13. ఎలక్ట్రీషియన్ ప్రతి నెల 23, 24, 25 మరియు 26 వ తేదీలలో అన్ని ఇళ్లల్లో మరియు అదనపు గదులలో అమర్చిన నీటిమీటర్ల రీడింగులను తీసుకోవాలి. ఈ పని సెలవుదినం లేదా పనిదినాలు అయినా ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తిచేయాలి. పనిదినాలలో , అతను మొదట అన్ని ఫిర్యాదులకు హాజరుకావాలి, ఆ తర్వాతనే  అతను ఈ పనిని చేపట్టాలి. అవసరమైతే అతను పనిగంటలు దాటి ఉండి, నిర్ణీత సమయంలో పనిని పూర్తిచేయాలి. ఈ పని కోసం 2000 రుపాయలు అతని జీతానికి అదనంగా చెల్లిస్తారు.

14. ఎలక్ట్రీషియన్ రీడింగులు తీసుకున్న వెంటనే " సున్నా " రీడింగులు ఉన్న ఇళ్ళు, రీడింగ్ లో అసాధారణంగా ఉన్న ఇళ్ల నంబర్లను, వాటర్ ఇన్ ఛార్జ్ కి, సెక్రటరీ కి రాత పూర్వకంగా తెలియ చేయ వలెను.

15. ఆకాష్ గంగను ఏదయినా కార్యక్రమానికి ఇస్తే, ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉండాలి. కార్యక్రమానికి చెందిన ప్రముఖ వ్యక్తితో అనుసంధానమై ఉండాలి. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ , వాటర్ మరియు PA సిస్టం ల విషయంలో అసోసియేషన్ తరఫున బాధ్యత వహించాలి.

### ఆకాష్ గంగ అదనపు చెల్లింపులు

డే డ్యూటీ సెలవు రోజుల్లో  (ఉదయం 6  గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు )

డే డ్యూటీ సెలవు రోజుల్లో  6 గంటల వరకు : Rs 300 /-

డే డ్యూటీ సెలవు రోజుల్లో  6 గంటల మించి  :  Rs 500 /-

నైట్ డ్యూటీ  (సాయంత్రం 6  గంటల నుండి ఉదయం 6 గంటల వరకు )

నైట్ డ్యూటీ :  6 గంటల వరకు : Rs  500 /-.

నైట్ డ్యూటీ :  6  గంటలకు మించి : Rs 800 /-

(వావిలాల గౌరీపతి)

వింగ్ కమాండర్ (విశ్రాంత)

అధ్యక్షుడు

తేదీ: జల వాయు విహార్

నాకు అప్పగించిన పై విధులను నేను అర్థం చేసుకున్నాను మరియు నా సామర్థ్యానికి అనుగుణంగా నేను దానిని పాటిస్తానని హామీ ఇస్తున్నాను .

సంతకం